క్లుప్తంగా

ప్రైవేట్ రాష్ట్ర రవాణా కార్యవర్గ ఉపాధ్యక్షుడిగా రాము



పాన్‌గల్: తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్‌రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మండలంలోని బుసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సూర్యవంశం రాము ఎన్నికైనట్లు సోమవారం ఆయన పేర్కొన్నారు. ఈ నెల 20, 21వ తేదీల్లో హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సంఘం రాష్ట్ర 4వ మహాసభలు నిర్వహించారు. ఈ మహాసభల్లో ఆల్‌ఇండియా రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి జీవన్‌సాహా, కామ్రేడ్ పాలడుగు భాస్కర్ సమక్షంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు.

నూతన ఎస్‌ఐకి సన్మానం



వనపర్తి రూరల్: శ్రీరంగాపురం మండలానికి నూతన ఎస్‌ఐగా బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ హిమబిందును పోలీసుస్టేషన్‌లో సోమవారం మండల బీజేపీ నాయకుడు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌నాయుడు, ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి శిట్టిరాజుల శివ, రాములుయాదవ్, జగదీశ్వరయ్య, నరేష్ యాదవ్, చరణ్‌నాయుడు, కావలిరాము, వెంకటేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


కావ్య

అమరచింత: పట్టణంలోని విజేత హైస్కూల్‌కు చెందిన విద్యార్థిని కావ్య రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనదని కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈనెల 25 నుంచి 28 వరకు నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి పాల్గొంటుందన్నారు. తమ పాఠశాల విద్యార్థిని ఎంపిక కావడం హర్షనీయమన్నారు. కావ్యను ప్రిన్సిపాల్ మోహన్, పీఈటీ మహమూద్ అభినందించారు.

రాళ్ల ధ్వంసంపై కేసునమోదు

పాన్‌గల్: పొలం రాళ్లను ధ్వంసం చేసిన సంఘటనపై సోమవారం ఇద్దరిపై కేసు నమోదైందని ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. వివరాల ప్రకారం.. మండలంలోని దావాజిపల్లి గ్రామానికి చెందిన పర్వత్‌రెడ్డి శేషిరెడ్డి భార్య పద్మ పేరుపై సర్వేనెం.138లో 2.37 గుంటల పొలం ఉన్నది. పొలం భాగం పరిష్కారం విషయంలో సోదరుడు నాగిరెడ్డికి మనస్పర్థలు ఏర్పడ్డాయి. ఇదే క్రమంలో ఈనెల 18వ తేదీన పొలంలోకి సోదరుడు నాగిరెడ్డి, అతని కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి, రాళ్లుకొట్టె కూలీలు నల్గురుతో కలిసి కటింగ్‌మిషన్, కత్తులు, గొడ్డళ్లతో అక్రమంగా ప్రవేశించి రాళ్లను ధ్వంసం చేసి పొలాన్ని అక్రమించుకునే ప్రయత్నం చేశారు. ఈ విషయంపై గ్రామపెద్దల సమక్షంలో మాట్లాడాలని సోదరుడిని పిలువగా అతడు రాలేదు. పొలంలోకి అక్రమంగా ప్రవేశించి పొలంలోని రాళ్లను ధ్వంసం చేసిన సంఘటనపై సోమవారం పర్వత్‌రెడ్డి శేషిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రైతునేస్తంలో పాల్గొనాలి

వీపనగండ్ల: అధిక దిగుబడులు సాధించేందుకు రైతునేస్తం ద్వారా సలహాల కోసం మంగళవారం రైతువేదికలో అధికసంఖ్యలో పాల్గొనాలని ఏవో డాకేశ్వర్‌గౌడ్ కోరారు. డ్రాగన్ ఫ్రూట్ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చీడపీడల నివారణకు సూచనలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు తెలిపారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



కొత్తకోట రూరల్: మండలంలోని పామాపురం గ్రామానికి చెందిన అల్లిపీరు కుమారుడు ఖాజా పాషా ప్రభుత్వం విడుదల చేసిన ఎంబీబీఎస్ మొదటి విడత సీట్ల భర్తీ ఫలితాల్లో మెరిట్ సాధించి ఎంబీబీఎస్ సీటు పొందాడు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకుడు రాజమౌళి ముదిరాజ్ ఖాజాపాషా నివాసానికి వెళ్లి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బీచుపల్లి నాయుడు, ఈశ్వరయ్యసాగర్, వాకిటి జనార్దన్, మేకల జనార్దన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు


పెబ్బేరులో అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పాటు కళశాల ఊరేగింపు


ఆత్మకూర్‌లో స్వర్ణకారుల ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న భక్తులు

కొలువుదీరిన దుర్గామాత


అమరచింతలో అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు


కొత్తకోట : అంబాభవాని ఆలయంలో ..

సాక్షి నెట్‌వర్క్ : కొత్తకోట: కొత్తకోట పట్టణంలోని పలు అమ్మవారి ఆలయాల్లో సోమవారం నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. వాసవీ కన్యకాపరమేశ్వరీ, అంబాభవాని భక్త మార్కండేయ ఆలయంలో బాలత్రిపుర సుందరిగా అలంకరించి పూజలు నిర్వహించారు.

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి సమీపంలో దత్తకోటిలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు జ్ఞానాంబికాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అంబ భవానీ ఆలయంలో రాజసభ మాజీ సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.

వనపర్తి రూరల్: మండలంలోని చిట్యాల, సవాయిగుడెం, అంకూరు అచ్యుతాపురం ,చిమనగుంటపల్లి మెదటిరోజు బాలత్రిపుర సుందరిదేవిగా అలంకరించారు. శ్రీరంగాపురంలో రంగనాయకస్వామి ఆలయంలో ఆదిశక్తి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మండలంలోని తాటిపాముల.పెబ్బేరులో కన్యాకాపరమేశ్వరి, అయ్యప్ప స్వామి, సూగూరులో దేవి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. పెబ్బేరులో అభయాంజనేయస్వామి ఆలయంలో కళశాలు ఊరేగింపు చేశారు.

ఆత్మకూర్: ఆత్మకూర్ పట్టణంలోని నీలకంఠేశ్వర స్వామి, కేశవస్వామి, స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో, అలాగే ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కన్యకాపరమేశ్వరి మాతా ఆలయంలో, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయంలో, వాల్మీకినగర్‌లో, బీసీకాలనీలో సోమవారం బాలత్రిపురసుందరిగా దర్శనమిచ్చారు. బీసీకాలనీలో మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, మాజీఎంపీపీ శ్రీధర్‌గౌడ్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పూజలు చేశారు.

అమరచింత: పట్టణంలోని శ్రీకృష్ణనగర్‌లోని కాళికా మాత ఆలయంలో అమ్మవారిని బాలత్రిపుర సుందరి అవతారంలో భక్తులను దర్శన మిచ్చారు. విఘ్నేశ్వర, భవానినగర్, జమ్ములమ్మ, శివ చౌడేశ్వరి ఆలయాల్లో లలిత సుందరి మాతగా పూజించారు.


పెబ్బేరులోని కన్యాకాపరమేశ్వరి ఆలయంలో బాలత్రిపురసుందరిదేవిగా అమ్మవారు


ఆత్మకూర్ బీసీకాలనీలో పూజల్లో పాల్గొన్న మార్కెట్ చైర్మన్, మాజీఎంపీపీ


మదనాపురం: దుప్పలిల్లో అమ్మవారి మండపం వద్ద భక్తులు

చిరువ్యాపారులకు బ్యాంకు రుణాలు


మాట్లాడుతున్న మెప్మా కో ఆర్డినేటర్ యువరాజ్

అమరచింత: కేంద్ర ప్రభుత్వం చిరువ్యాపారులకు బ్యాంకు ద్వారా వ్యాపారం చేసుకునేందుకు ఆత్మనిర్భర్ పథకం ద్వారా రుణాలను అందిస్తున్నదని మెప్మా కో ఆర్డినేటర్ యువరాజ్ తెలిపారు. మున్సిపల్ సమావేశ మందిరంలో సోమవారం లోకకల్యాణమేళాలో చిరువ్యాపారులతో పాటు పట్టణ మహిళ సమాఖ్య సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్రం ఆత్మనిర్భర్ ద్వారా కొత్తగా చిరువ్యాపారుల కోసం మొదటివిడత రూ.15వేలు రుణంను అందిస్తున్నదన్నారు. రెండో పర్యాయం రూ.25వేలు, మూడో పర్యాయం రూ.50వేలను అందిస్తున్నదన్నారు. వీటికి గతంలో మాదిరిగా జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వీటితో పాటు ఐదు గురు చిరువ్యాపారులు గ్రూప్‌గా ఏర్పడితే అలాంటి వారికి వ్యాపారం నిమిత్తం రూ.3లక్షల రుణంగా ఇస్తుందన్నారు. గ్రూప్‌ల తయారీలో ఆర్‌పీలు చొరవ చూపాలని సూచించారు. కార్యక్రమంలో మెప్మా ఆర్పీలతో పాటు మహిళ సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల మేలుకోసమే జీఎస్టీ 2.0 సవరణ

అమరచింత: దేశప్రజల మేలుకోసమే ప్రధాని నరేంద్రమోదీ జీఎస్టీ 2.0 సంస్కరణలు చేశారని బీజేపీ మండల అధ్యక్షురాలు మంగలావణ్య అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కేంద్రం జీఎస్టీపై తీసుకున్న నిర్ణయాలపై మాట్లాడారు. రైతులు, మహిళలు, విద్యార్థులు, మధ్యతరగతి సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వినోద్, మల్లారెడ్డి, భీంసేన్, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై హర్షం

గోపాల్‌పేట: జీఎస్టీ తగ్గించడంతో మధ్యతరగతి, పేదలకు ఎంతో మేలు జరిగిందని బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి అన్నారు. పీఎం నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా సోమవారం పాటిగడ్డతండాలో ఎస్టీమోర్చా మండల అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో గిరిజనులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి కదిరెమధు, జిల్లా కార్యవర్గసభ్యుడు నారాయణ, ఎస్సీమోర్చా అధ్యక్షుడు పల్లెమహేష్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పురపాలిక విఫలం

అమరచింత: మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని సీపీఐ మహిళ విభాగం ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి గీతమ్మ, సీపీఐ పట్టణ కార్యదర్శి రవీందర్ అన్నారు. పట్టణంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ మేరకు పట్టణంలోని మూడో, ఒకటో వార్డులో నిర్మించిన సాముహిక మరుగుదొడ్ల నిర్వహణను సోమవారం పరిశీలించారన్నారు. సాముహిక మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని, మరుగుదొడ్లకు తలుపులు లేవని, నీటి వసతి లేదని పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంతో పరిసరాలు దుర్గంధంగా మారాయన్నారు. జిల్లా పరిషత్ గ్రౌండ్‌లోని నీటి ట్యాంకును ప్రతి నెలా శుభ్రం చేయాలని, అన్నివార్డుల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని డిమాండ్ చేశారు.


మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మురుగు కాల్వల పరిశుభ్రతలో అలసత్వం వహించకుండా ప్రతి వారంలో ఒక పర్యాయం ఆయా వార్డుల్లో మురుగుకాల్వలను శుభ్రపర్చాలని కోరుతూ మున్సిపల్ మేనేజర్ యూసుఫ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో భాస్కర్, బాలస్వామి, శ్యాంసుందర్, రఘు, కుతుబ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్యపరీక్షలు


విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

మదనాపురం: రాష్ట్ర బాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు ఆరోగ్యశాఖ బృందం సోమవారం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రక్తపరీక్ష, ఎత్తు బరువు వంటి ప్రాథమిక ఆరోగ్యపరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిసార్, డా.షంసున్నీసాబేగం, యాదయ్య, డాక్టర్.ఆనంద్, ఫార్మసిస్ట్ చిలుకమ్మ, ఆశ వర్కర్లు పీహెచ్‌సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు


పారిశుద్ధ్యం పరిశీలిస్తున్న కమిషనర్ శశిధర్

ఆత్మకూర్: చెత్తను ఆరుబయట పారబోస్తే జరిమానాలు విధించి చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ చికినే శశిధర్ అన్నారు. సోమవారం స్థానిక పురపాలిక పరిధిలోని ఏడో వార్డులో అధికారులు, కార్మికులతో కలిసి స్వచ్ఛతా హీ సేవాలో భాగంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. వానలకు నివాసాల పరిసరాల్లో వర్షపునీరు చేరి దోమలు వ్యాప్తి చెందే అవకాశాలున్నాయన్నారు. డ్రమ్ముల్లో, హౌసుల్లో తదితర వాటిల్లో నీరు నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డుల అధికారులు, పురపాలిక సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోగులకు ఆప్యాయతతో సేవలందించాలి


వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి విద్యావిభాగం: గోపాల్‌పేట మండలం సాకలిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి సోమవారం ఆసుపత్రికి వెళ్లి రాంరెడ్డిని పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. నర్సింగ్ విద్యార్థులతో మాట్లాడుతూ.. రోగులపట్ల ఆప్యాయతతో సేవలు అందించాలన్నారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్, జోహెబ్ హుస్సేన్, చంద్రశేఖర్, గన్నోజు మోహన్, నాగేంద్రం ఉన్నారు.

విద్యార్థినికి సన్మానం

వీపనగండ్ల: మండలకేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన అఖిల ఎంబీబీఎస్‌లో సీటు సాధించడంపై సోమవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శాలువలతో విద్యార్థిని ఘనంగా సన్మానించారు. మెడికల్ కాలేజీలో సీటు సాధించడం అభినందనీమని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సీహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, బాలస్వామి, శేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకన్న గౌడ్, కప్ప నర్సింహ, తిరుపతయ్య, నవీన్ తదితరులు సీపీఎం కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబరాలు


శ్రీరంగాపురంలో బతుకమ్మను ఎత్తిన చిన్నారులు

వనపర్తి రూరల్: శ్రీరంగాపురం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ 3 లో సోమవారం బతుకమ్మ పండగ సంబరాలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు బతుకమ్మలను పేర్చి పూజించి బొడ్డెమ్మలు, కోలాహాటాలతో బతుకమ్మ పాటలు పాడుతూ సాంప్రదాయ నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపు చేసి చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మంజులారాణి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

వీపనగండ్ల: మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. పలు రకాల పువ్వులను పేర్చి చిన్నారులతో కలిసి బొడ్డెమ్మలను ఆడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుగుణాబాయి, ఎల్లమ్మ, కమల, మహేశ్వరీ, సువర్ణ, హెల్పర్లు లచ్చమ్మ, నిరంజనమ్మ, చెన్నమ్మ, రాధ తదితరులు పాల్గొన్నారు.


వీపనగండ్ల అంగన్‌వాడీ కేంద్రంలో బతుకమ్మ సంబరాలు

మామిడితోటలు పరిశీలన

వీపనగండ్ల: మండలంలోని వివిధ గ్రామాల్లో మామిడితోటలను సోమవారం మండల ఉద్యానవన శాఖ అధికారులు పరిశీలించారు. తోటల్లో ముందస్తు పూతలు వచ్చి భారీ వర్షాలకు పూతలు నల్లబారుతుండడంతో క్షేత్రస్థాయిలో పరిశీలిన జరిపి మండల ఉద్యానవనశాఖ అధికారి కృష్ణ శాస్త్రీయ పద్ధతులను అవలంభిస్తే తిరిగి పూతలు వస్తాయన్నారు. గతంలో కల్తార్ మందులు వాడడం, ఈ సంవత్సరం కూడా పలువురు రైతులు అదే రైతులు వాడారని దీంతో ముందస్తు పూతలు వచ్చి వాడిపోయాయన్నారు.


మామిడితోటలను పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖ అధికారులు

చెట్లను నరికివేస్తే చర్యలు..

పాన్‌గల్: మండలంలోని కిష్టాపూర్‌తండా సమీపంలోని అటవీ భూములను సోమవారం ఫారెస్టు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రేంజ్ ఆఫీసర్ బాలకిష్టమ్మ మాట్లాడారు. సర్వేనెం.34, 40లో పెరిగిన నీలగిరి చెట్లను గిరిజన రైతులు తొలగించి వాటిని ధ్వంసం చేసిన సంఘటనపై ఆగస్టు నెల 5వ తేదీన పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. వివాద భూముల్లో రావొద్దని రైతులకు చెప్పినా వినకుండా రాత్రివేళల్లో దున్ని విత్తనాలు వేసి చెట్లను ధ్వంసం చేశారన్నారు. పోడుభూముల పేరుతో చెట్లను ధ్వంసం చేసిన గిరిజనుల పూర్తి వివరాలను సేకరించి జిల్లా అధికారులకు నివేదిస్తామన్నారు. ఆయా వివరాలను మళ్లీ స్థానిక పోలీసు స్టేషన్‌లో అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అటవీ సిబ్బంది పాల్గొన్నారు.


అటవీ భూములను పరిశీలిస్తున్న అధికారులు

క్రమశిక్షణతోనే లక్ష్యసాధన సాధ్యం



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి. కృష్ణయ్య

వనపర్తిటౌన్: విద్యార్థులు క్రమశిక్షణతో ప్రయత్నిస్తేనే లక్ష్యసాధన సాధ్యమవుతుందని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ డి.కృష్ణయ్య అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లాకేంద్రంలోని డేగ నాగిరెడ్డి జూనియర్ కళాశాల (ఒకేషనల్)లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి.రజని ఆదేశాల మేరకు విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉంటే జీవితంలో ఏదొక సందర్భంలో ఉపయోగపడుతుందన్నారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగిన క్రమశిక్షణ ముఖ్యమన్నారు. బాల్య వివాహాల నిషేధచట్టం, బాలకార్మికుల నిర్మూలన చట్టం, మోటార్ వెహికల్ చట్టం, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఉచితన్యాయ సలహాల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్‌కు సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకుడు శిరీషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అండగా ఉంటాం


అంధ విద్యార్థులకు అన్నదానం నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూర్: స్థానిక సమ్మీలిత ఫౌండేషన్‌లో ఉంటున్న విద్యార్థులకు అండగా ఉంటామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రహ్మతుల్లా, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కుర్ని రవికాంత్ అన్నారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలసి వారికి కావల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అంధ విద్యార్థులకు వారి సొంత ఖర్చులతో అన్నదానం నిర్వహించి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు గాండ్ల శివకుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నల్గొండ శ్రీనివాసులు, సాయిరాఘవ, కోట్ల వెంకటేష్, జుబేర్, జమాల్, షాలెం, అంధ విద్యార్థులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి


సైబర్‌నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ నరేష్

ఖిల్లాఘనపురం: సైబర్‌నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై నరేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని బస్టాండు దగ్గర ఆయన ప్రజలకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సమాజంలో ఎక్కువమంది సైబర్‌నేరాలకు పాల్పడుతున్నారని చెప్పారు. తరుచుగా ఫోన్‌లు చేసి మాటలతో మాయచేసి మీ ఫోన్ ద్వారా ఓటీపీ తీసుకుని డబ్బులను కాజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో సిబ్బంది అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలుచేయాలని ధర్నా

ఆత్మకూర్: రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీలు ఇచ్చి నేటికీ అమలు చేయకపోవడం శోచనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు అసహనం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులతో కలిసి ధర్నా నిర్వహించి వినతిపత్రాన్ని తహసీల్దార్ చాంద్‌పాషాకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణశెట్టి, జిల్లా నాయకుడు శ్రీహరి, సహాయ కార్యదర్శి మోష, పట్టణ కార్యదర్శి లింగన్న, నాయకులు బాలకృష్ణ, ఖాజపీర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ధర్నాలో పాల్గొన్న సీపీఐ నాయకులు